చ. దశరథనందనా! సకలదానవభంజన! యోముకుంద! నీ వశరఃఖు! పావనా? లయగనాడన? నీదగువేణువేది? నే నశమటిచుంటి; గజైలవి? భాగ్యమునేఁడిటనీద శావతా రశమదమాది రూపములు రాగముతో జపియింతు! [నేలుకో! ౧౦

ఉ. సోమకుఁడన్నరక్కసుఁడు సూక్ష్మముగా నలనాల్గువేదముల్ భూమినిమాయమవాగాటుల గ్రుచ్చిలి, సంద్రమునొచ్చి, [నీళ్ళలో,

దా మునుకేసి పైనలలవండిగఁ ద్రోసుకమచ్చరింప, నీ
వో ముదిమీనమై యసురునొంచి జగంబును బ్రోచి నా
[డవే! ౧౧

శా. అంభోధిన్ దరిగోలమేరువుగ, సర్పాస్యంబు దాఁ ద్రాడుగా
భండంబేర్పడ దానవుల్ సురలు చేతన్ దిటవోఁ ద్రచ్చుచో
శుంభన్మూర్తిరహించి కూర్మగతిబల్లోద్యంబుగా నిల్చితో!
జంభారాతిసితామహాదులు గనన్ సాష్టాంగులై పొంగి
[పో! ౧౨

చ. ఎఱుగడు వెన్కనుండి తన కెగ్గునంచు, మఱొక్కరక్క
[సుం,
డెఱుగక నేలచాపబలె నీకొసబుచ్చుక చుట్టిచుండ, నీ
వారహి వరాహమూర్తివయి పొడ్చితిడొక్కలో నెందు
[నుండొవ
చ్చి; రుధిరమై మృతింగనియెఁ జెన్నటిదైత్యుడు తక్షణం
[బాహహో! ౧౩

శా. ఆర్భాటంబున నర్భకున్ బిలచి “తుచ్ఛా! చూపు మిందు
[న్నా, నీ
దుర్భాషన్ వినసోపఁ జూపుమిలనిందున్ స్తంభమం” దం
[చనన్
నిర్భీతిన్, “గలడెందు” నన్నశిశుసాన్నిధ్యంబునన్, గర్భ
[మున్
నిర్భేదించు తెఱంగు వెల్వడిరచింతే కోపశాంతాకృతుల్! ౧౪

ఉ. ఇంతననంతమై, కలిమియించుకవల్దని ముజ్జగంబులున్
బంతముమీఱజనక్గికొని, "బాపురే! వామనరూపమాయిదా
సంతతనారదాదిముని సన్నుతవైష్ణవమూర్తిగాని" యం
చెంతయు మెచ్చుకో జఱిపితే యొకనాటకమీవు మున్న
[హో! ౧౪

చ. ఇరువదియొక్కసార్లు ధరణీపతులందఱినిన్ జయించి నీ
కరమునదా పరాక్రమము క్షత్రియవంశజుడైన రామునన్
బరమునకున్, ప్రశస్తనకుఁ బంచితివెంతటి నిర్గుణుండవో!
పరశుధరుండ! పాపహర! వైరివిదారుడ! విప్రసూనుడా! ౧౫

ఉ. రాముడటన్న నొక్క! డభిరాముడు సీతకు, బ్రహ్మకుంబరం
ధాముడు, శంభుకున్ నిరతతారకనాముడు, మానికోటికిం
గాముడు, రావణాసురుకు ఖండనభీముడు, భక్తికల్పకున్
సోముడు, ముక్తినిల్పకు విశుద్ధమహత్తరహేముడున్న
[తిన్. ౧౬

మ. "యదువంశంబునఁబుట్టి మాధవునిగాధ్యానింప, రూపించు
[నీ
మృదుపాదద్వయుగజ్జెలందియలున న్మేల్కొల్పుచున్నాయి,
[యి
య్యెదకున్ జేర్పరనాదుచేతులన నెంతేప్రేమతో రాధప
య్యెదకున్ జేర్చిన నీవయోవిభవమగ్గింపంగఁ గవ్వించ
[దో? ౧౭

ఉ. చక్కనిచుక్కభార్య, తలిచన్నులువీడని ముద్దుబిడ్డ, పెం
పెక్కిన రాజ్యసంపదఁ ద్యజించి, తపోగరిమంబు సేత పే

రెక్కి, వసుంధరకు మతము నేర్పుచు బోధన చేసి, నీతినిన్
మిక్కిలి గొల్పినట్టి ఘను, సమేయుని. బుద్ధుని గొల్తు నిత్తె
[ముకా. ౯౧

ఉ. మోహాపై జనరాశి నాలినిచిమింక కూర్చుండఁగాఁ బెట్టి త్రో
ద్వోదక ముందబదారి దీయుచును సత్యోత్సాహియా కో
[మ్యాకై
మాండంగన్నులు జేనివృద్ధసితాంతల్ సుష్కించి, వెన్నాలనే
వేడీనాకని యేస్నువాసు; కలినన్నింపంగఁ జిత్రంబుగా! ౨౦

చ. పదియవతారముల్ నదినిఁబ్బి గాతింపబడినాసి, నిన్ను జ
క్కఁ దెలియ నింకనూబడియుఁ గావ్యగ పండలు వేలు వర్ణనం
బు దిరముగా రచించినను బూ ద్రకిరావు మహాచరిత్రుడా!
యెదియని యెంతపాక వివరింతుఁ బురాణములే
[నిరాశగా ! ౨౧

నిర్గుణస్తవనము

చ. వెలుగునకుఁ దివాకరుఁడు, వెన్నెలకుఁ శశిబింబమట్టు, నే
పలుకుల కానిమూలము భవత్పదపద్మములేశ! విందుమే!
జలములఁ జెట్లఁ జేమల, విశాలతనొప్పు బయళ్ల, గొందలో
యల, నెదలందు, నిండనిన నందెరుతింతువు సంతతంబు
[మన్. ౨౨

చ. కడు నిపుణుండు నీనిపుణకార్యము మునుపు మాను వెంత
[యుఁగా,
జడుఁడగువాడు నీజడిమ సన్నిధినొప్పెడు జాగరూకతన్,

వడిగల వాహినీప్రభవు, వాయువు, వగ్నిని, నొక్కచోట; నొ
క్కెడలను ముద్దరాలివలయున్నప్రబోధకటిబంధ పుర్యా
[రగ. ౧౩

శా. అగ్నిన్ జల్లనిపర్వతంబు పయికాశాంతాలయన్ గుప్పటుల్,
భగ్నంబౌటలు పెద్దపెద్ద కెరటాల్ వారాశినీరంబులన్,
లగ్నంబున్ వలపెట్టి సిద్ధపడఁ గార్యంబౌంటగాకుండు, టు
ద్విగ్నంబౌటలు ధీరచిత్తములునున్, విశ్వేశ! నీలీలలౌ ౧౪

మ. అధికారంబది పొందవానినయు నీయాధిక్యమున్ మించలే
దు; ధనంబుల్ మిగులంగనున్న నిను జేపోయున్ బ్రణా
[మంబు సే
యు, ధనాఢ్యుండొహహా! ప్రజ్ఞయెంత కనినన్ యుష్మద్వి
[కాసంబుమున్
దధమంబంచుఁ దలంచువేత్త, భగవంతా! నీయనంతంబు
[నగ. ౧౪

చ. బలవపుఁబుల్లనున్ బలకపైనిడి వ్రాతనుజూపుమాడ్కి ని
య్యిలఁగల మోహబంధముల నెంతయు మూఢులరాచి,
[నీవు నీ
తెలివిని సుబ్బదోవిబుధ! దివ్యగుణంబది నీవొ మావొ నం
జెఱిపెదు క్రొత్తగాఁ బలకచేసినమాడ్కి నగప్యమై
[చనగ. ౧౫

ఉ. ప్రేరణలేని కార్యమొకవేళ నొనర్చిరఁ గారణంబు లో
నారయనీవు తోఁతువు; నియంతవు! దానిని మొల్చుగడ్డి తా

ఘాయణి గాలినాడి, ప్రఫుల్లదాల్చి, వికాసముగొన్నజాడ స
చేరఁబంపఁబడ్డది, నశింపనిదన్న, నమూల్యభావహా. ౨౭

ఉ. భువికిన్ జల్లనిమందమారుతము లబ్ధుల్ వీచుఁ, జందుఁడింపు
[నుక్
రవియుఁ జుక్కలునుఁ మెఱుంగులును నానా కాంతిపుం
[జంబులన్
భువికే తాల్చెడుఁ, జెట్లు తీగలు పూనఁల్ పుష్పంబులన్
[రాల్చెడిన్
భువిపైనే, భువిపై నదేవ! భవమద్భ్యధల్ ప్రభల్ చేత
[లున్. ౨౮

ఉ. ఎండ యసహ్యమౌ ఋతువునెవ్విధిఁ జెట్లులు దాల్చి తే
[జిస్తు?
మెండగువాన నెవ్విధిని మేఘము నగ్గిపిడుంగు లుర్విపై!
గుండ్రని తెల్లచందురుని నట్టిని నల్లనిమచ్చ యెట్టులో స
చండత శానుశాసనము చాటుటకై యని యెంచకున్న
[చో? ౨౯

ఉ. నల్లని మొద్దు మేఘముకు నాదము పెట్టుచు, వానచల్లగా
జల్లుగ భూమిపైగురియు సత్యముతత్వ మొసంగి తద్దిగా!
వెల్లడి సేతుదాన నొక విశ్వమనోహర మాతటెల్లతన్!
దెల్లము సేతుదాన నొక తేజపువంపును నేడు రంగులన్! ౩౦

శా. ద్వైతాద్వైతవిభేదముల్ మనసులోఁ దర్కింపబోనేను, నా
చేతో మోదము నీదుమూర్తి జగచ్ఛిల్పంబునం దేకమై,

ప్రాతఃకాలము సూర్యరశ్మి కెమురై రంజిల్లు పద్మంబుపై
వాతాంకూరములాగి గంధవహుఁడై భాసిల్లు లాగొప్పె
[డిన్. ౩౧

చ. సకలచరాచరంబులకు జన్మము పెంపులు ముంపుసేయ యూ
శ! కలముతోడ వ్రాసిన, సహాతపతారముతో రహించినన్,
శకటముమీఁద వర్తకముసాగఁగఁజేసిన, నాగటిన్ ధరన్
బెకలిచి మొక్కపాతినను, విశ్వము నీవికదన్న! కొల్వ
[గన్! ౩౨

శా. నీకై యెవ్వఁడు కేలు మోడ్చునతఁడే కైయూతదాక్ష్యంబగున్,
నీకొండెవ్వఁడు వ్రాసి మ్రొక్కునతఁడే కొండాడువాఁడౌనునిన్,
నీకాళ్లెవ్వఁడుముట్టి మ్రొక్కునతఁడే కాలాంతకున్ దప్పె
[డిన్,
నీకుందాపటనిల్చి గొల్చునతఁడే కుందత్విత్తుం డెప్పుడున్. ౩౩

చ. విభవము శాశ్వతంబనను, ప్రేమలు శాశ్వతమంచునాడఁబోఁ,
నభముశుభంబు శాశ్వతములౌనన, నెయ్యవి శాశ్వతంబులిం
దుభువినిఁ జెప్పుమాయనిన, దుఃఖముసౌఖ్యము మానసం
[బుపై
ప్రభో! లిఖియుంచిచూపు ప్రతిపద్యము శాశ్వతమందు నే
[నొగిన్. ౩౪

ఉ. చందురునుండి వెన్నెలను, జ్వాలను వెన్నెడినుండి వేగ
[ముల్
గందుగనుండి చూపులను, గంజదళమ్ములనుండి మెత్తనన్

సుందర సుంశి జన్మస్థానము, శుభ్రమునున్కొనియుండి సత్యముకే
సందర్శించి పాపియువిసంఘగ నిన్నువ: గొలువుచున్న
[టిత్. ౩౫

చ. తెరువులు శౌఖ్యచారి ఫలపాలను లందఱికిఁ నిడగా భువిం
గరమువహించు వొప్పు నుదు కంఠముగేయుచు పావుకొం
[చు న
వ్యోఱుక సమస్తలోకమునకు నింపుగ బంచగ నున్న హిం
[చు, దే
వ! రుచివినీవుగా, పరమభావము నీవుగ, కంఠమిూవుగా! ౩౬

మ. మలయాద్రింగల మంచి గంధమది కొండక బట్టి తానా
[క్కచో
వెలయంబోదుగ; దిక్కులన్ బవనముల్ నీవన్ బిసా
[రించు; న
ట్టులె నీ వెక్కడనున్న నీదయలు ముల్లోకాలనుంబన్నా; మా
టలు వేయేటికి? నీవు లేనిదిలపై 'ఘం' లేదు 'ఘం'
[లేదురా! ౩౭

పు రా ణ చా తు రి

ఉ. రావణుజంపె రాముడని రాముల నెత్తుకపోవు టున్నరే?
భూవలయంబునం జెప్పుదు పున్నము నన్నము రెండునుండు
[బో;
పోవది; గుప్తులాడునది; పున్నమునెగ్గున దెల్ల వేళలన్;
దేవుగొనంబు పున్నమల దేవతలాతని మాగ్గనత్తముల్. ౩౮

చ. అమృతము దేవతల్ గొనిన యందము చందము దేమి ? [రక్కసుల్
తిమిరము భంగి జుట్టుకొని తిప్పలు పెట్టుచుఁ దిన్నదాని వా
తము గ నోనసృష్టి మన్నపుసుక్తత్వాప్యాభము లేమ నిద్య,కో
పము సుముసగాఁగ బట్టి యుంపామరవృత్తులు కూడముట్టి [నః. ౯

చ. విసమును మెక్కపాము.వొక వెఱ్ఱిగ నల్లనిమచ్చ కుత్తుకన్
బొసగిన బెద్ద సేసి తనమూర్ధమునం దమృతాంశుఁ దాల్చెఁ;వి
ష్ణుసొగసుచూడ మెల్లసుధ సూక్ష్మముగన్ సురకోటి [త్రావగా
నొసగుచు సొంతనల్లనొడలున్నది లేనిదికూడ నెంచడే! ౧౦

ఉ. వెన్నునితల్పమమ్మృతుని వేడుకమై మెడఁజుట్టువారొహా!
యన్నులమిన్న కిల్లడను సందురు నల్లనినాగుబాముటం!
చెన్నివిధాల భ్రాంతిగొనఁ జెల్లునొ యన్నివిధాలభ్రాంతి [నిన్
గన్నులుసూసికొంచుఁబలుకన్ భయమందరు లోకు [లజ్ఞులై ౧౧

ఉ. కల్పనచేసినార లలకంతునకుం బువ్వులుక్కు లింక నుం
గల్పనచేసినారలొక కాంతరతిన్ బ్రియురాలిగా, నింకనుం
గల్పనచేసినారలు శుకంబును నెక్కగ, నన్నిగూర్చియుం
గల్పనచేయరైరిగద కాయముకంతునకట్టిచూపఁబన్. ౧౨

ఉ. చందురుడాడు మేఘములచాటునె వెల్గెడుచుండెఁ, వింతగా
నందునఁగొన్నిచుక్కలొక యాగడబుద్ధిని రాలుఁ నేలపై,

పెందుననుండొ రొక్కపు డదేమనఁ గోఁచును గోఁక
[చుక్క; సం
క్రందను డొక్క నాదొకని కంటికిఁగన్పడ దెంతవానికిన్. ౮౩

ఉ. పిన్నతనానఁ బిన్న మఱి పెద్దతనంబునఁ బెద్ద; రెండునుం
గన్నులుగాననట్టినె, వికాసమనోవిభవుండ ! యీశ్వరా !
కన్నులు రెండునిచ్చి యలకన్నుల రెంటికి రెండుగంతలన్
మున్నుగ నేవమూసితివి, మూఢుల మెన్నగ నెన్నినాళ్ళ
[కుఁ. ౮౪

చ. దొరకవు, దొడ్డగఁ దొఱకితో శివునెక్కటిపట్యానన్,
[జగా
మొఱపటుమోహినీతరుణి మేనునఁజిక్కి తనీయమానసం
బు రహించిజాఱిగొంచు నొకమోసముసేసితి, వింకమాకు
[మా
కెఱుకకువత్తువా? నిజమిదీయనియనుకోఁగనిత్తువా? ౮౫

ఉ. సాధనమిద్దియన్న నలసాధనకుంబయు సాధనంబు నీ
బోధనచేత నబ్బెడిని; పున్నెపుగార్యమిదన్న దానినిన్
శోధనచేయునీగగిమచూపక్కలు మిన్నగఁగాసితోఁచి, రా
ధాధవ! కేశవా! యభవ! దైవయువా! విభవా! కృపా
[జవా! ౮౬

శా. దత్తాత్రేయుడనైన నీవ, కరినిఁ దాక్షిణ్యభావంబుతో
మిత్తిఁ బొందగ నీక కాచు హరివేసిన్ నీవ, యొత్తెత్తులో
నెత్తావందున నున్నవాడవా? మహోయిల్లాలినిన్ గ్రోవఁగ
'వత్తుఁ వత్తు' నటంచు జాగిడకప్రోవఁ నీవరచ్చకొవనిన్. ౮౭

శా. వేదాంతుల్ ఋషులాదినుండియును నిన్ వేదాలవాదాల, ["నో
రాధావల్లభ! మాధవా! యనుచు దీర్ఘాలాపసంబోధనన్
శోధింపన్ దొరకొంచు గోపికలు, రక్షోనాయకుల్ వైరులై
బాధంబెట్టుచు, నీదుమూర్తిగనినార్! పాటింతువె వ్వారి [నిన్! ౮౮

శా. శ్రీరంగేశయనంగనొక్కపుడు, విశ్వేశాయటంచన్, నే,
'ఢోరామప్రభూ' యనన్నొక్కపుడు, డాహాహా! శ్రీహరీ [యనన్ నేఁ,
ఢోరా! నెమ్మది కింపుగొల్పెదవు; నేనై చేయు సంబోధనన్
బ్రారంభంబది గద్గదస్వరమయుక్ భావింపుముద్దీథగా! ౮౯

శా. అన్నా! డెందము వెన్నకంటెకరగున్ హత్తించుకో మా [ధవా!
అన్నా! డెందము గోపికంటెకడు నగ్నంబై విరాజిల్లురా!
అన్నా! డెందము వేణుకంటెఁ బ్రతిశబ్దంబీను బాడించుకో!
కన్నుల్ గానవు, వీనులున్ వినవు, మూగంబోదు నీదా [కళన్! ౯౦

జిజ్ఞాస

ఉ. కోరినకోరికేమదికిఁ గోటివిఘంబులఁద్రోచుచుండు; నేఁ
జేరెడుదారి నెమ్మదికిఁ జేరికగా గనిపించి, దూరమా
దారుల నేనవేల; మదిఁదట్టినయూహయొకండు రెండుగా
మారుచుమూడునాల్గునయి మాటనులక్షగు మోక్షదా [యకా! ౯౧

శా. నీవుఃస్నానవనువారు, నిత్యమునునిన్ లేవంచు వాకొన్నవా
రేవేళోయొకవేళకున్ మనమునన్ దృష్టించుకొందుర్గదు [సూ!
ఈవిశ్వంబుననీవు ప్రజ్ఞయుదిగా నే రూపమున్జూతురో
యేవేళన్ గనుగొందురో యెవరికెందేన్ నారికే నెన్నహా. ౫౨

మ. భగవద్గీతలమూఁడుభాష్యములనున్ ద్వైతాదివాదంబులున్,
ఖగభాషన్ మృగభాషమున్ నరులనానాభాషలన్ నేర్చినన్
నిగమాతీత! జగత్స్వరూప; తవసాన్నిధ్యంబునన్ మేలుకో
నగునాదంబది నాదమౌను నదె నానార్థాలసున్ మూఁలు [మా. ౫౩

మ. ఇదిగోదావరి దీనినీరు మొదలింపేన్ దీని సంద్రంబుదా
యెదుదిక్ ఘోరము, పాటుపోటు, కరములల్, హాహారవంబ [న్లమా
ద్రిదరిన్ విచ్చుచునేలమోదుకొనుటల్, దృశ్యంబు! నిన్ జేరున
ప్పుదయాంభో! యశెలౌక్యజీవనముకున బోవుంగదా మా [ధురుల్. ౫౪

ఉ. కన్నులు లేవు నీకనినకంజసుమాప్పుడు కల్పజేసు నీ
కన్నులుగాగ దట్టుదురు, కంటికి నీకును గానరాని దే
మున్నది? దేవదేవ! నినునొక్కఁడుదా మొఱగింప లేమగా
యున్నరకోటియందు, రవియుందుమొమున నెల్లు వాను [గా! ౫౫

మ. ఇదినాదేహము, వీరలాలుమగ, లీయుంపటుంబిల్లలీ
పదిలంబైనది యిల్లువాకిలివి నాపశ్యాలుమంచాలు, కొం

ద్రిభిసస్వాంబధి, గోవృ స్వీయనామునఁ జేసెండుమాపండునన్
వదలంబోని మహాభిమానమున దేవా! నిన్ను గాంచంద్ర
[రే! ౭౬

మ. మనకన్నుల్ గనుచుండఁ గట్టిమటఁ గొంపల్ గూల్చ, కూ
[నల్ చనన్,
వనితల్ బాయగ, భర్తలుఁ దూలఁగ, సంపాదించి గోప్యాస
[నుం
బిన విత్తంబు హరించ, నింక నదిరా జీర్ణింపకుండఁగ
[భువిన్
దను గాపాడెను నంచు నెంచుట లసందర్భంబు గాదే!
[ప్రభూ! ౭౭

చ. అవిరళ విశ్వప్రపంచ, మొకయించున గిట్టిన వేటయుంమ
[సం
భవమగువారువిత్తమును, బంధము కూఁ మఱియుంతు లేదు,
[త్రెం
పవశేముగాదు, లేపనిన బాయను, మందారకటే! తవాంఘ్రి
[గాం
గ విమల తోయపుం బ్రగసు పాదములన్ నిని యొట్టు
[మాను టే. ౭౮

ఉ. పేరిమకొంచు దేహాతనవిశ్వముదాను సృజించుకొంచు నిఁ
వేరుగఁజూచుఁ, బెద్దిడిచి విశ్వమునున్ దిలకింపనిమ్ముత్ర, నీ

సారమె మానవుండు! మఱిజంటఁబాసని, తాను గన్న సం
సారమటంచు, నెల్లయొక చక్కని సాగరమట్లు నోచుఁ
[బో. ౫౯

చ. మనసునబుట్టు నయ్యతనుమార్గణముల్ గుఱిగుచ్చ బట్టెదో
యి! నను వెలార్పకంచు నొకయింతి యెటుల్ విరహాగ్ని
[వేగునో,
యనయము నట్లు భర్తలను నల్లఱిపెట్టుచు నిన్ను గుప్పస
ట్టినుపటుమాయమై తనువు నాకృతి లేనటులుంచు నీశ్వ
[రా! ౬౦

ఉ. పరిగురంగనున్ జెలమ యేక్రియ నూరుచు జల్లనీరమున్
దారినిబాటి సారికిను, 'దద్వతు' గా మమ మానసంబు సం
సారసుఖంబునన్ విఱిగి, శాంతి సెడన్, భవదీయమూర్తి
త్రైగహింగోల్పు ముక్తిపథి, ధైర్యముగూర్చెదుఁ జిత్తవృత్తి
[కిన్. ౬౧

సం ప్ర శ్న ము లు

మ. ఎదిముద్దీయచు నెద్ది కౌగిలిడ నందెన్ దేని సౌందర్యముక్
'అదిరా' యంచు నుతింపఁజెల్లు, నలయుల్లాస రోగభూయి
[ష్టమై
సదనంబందున మూల్గుచున్న నెటు తానహ్యాంబునన్ మం
[దు మా
కొదవన్ ద్రిమ్మరుభర్త? ప్రేమనుగదా! యూహింతుఁ
[దత్ప్రేమమున్. ౬౨

ప. "ప్రియుడ ! ప్రియుండ" యంచు నొక్క ప్రేయసి పిల్చుచు
[నుండ, నాకెయుం
"ప్రియ! ప్రియ" యంచుఁ బిల్చునతఁ: "కెయ్యది యూపిలు
[సందు దోచువా
రియెదల ?" నన్న ఆయెదలకే తెలియంగనునేల? నేనునుం
ప్రియుడను నీవునుం బ్రియుడవెల్లరును బ్రియురాండ్రుగా
[రాకో ? ౬౩

ఉ. కారణమేమి పుష్పము సకాలముకున్ విడి, గాలిలోన నా
యూరుపుతో సువాసనల నొక్కటగల్పుచు మక్కువౌట
[కున్ ?
కారణమేమి పక్షిమమకంఠముతోఁ దనకంఠమూదిఁ, సం
ధ్యారమణీయ రాగకలితంబగు వేళల దివ్యమాటకున్ ? ౬౪

ఉ. వీరుఁడు వీరస్వర్గమని వేరెము వెంచుక యుద్ధభూమిలోఁ
బోరుచుఁ గీర్తిగాంచ, నిలఁబూరి తనుం బెనుగాలిత్రిప్పగా
ధారుణినూడ్చుకొంచుఁగడుదైన్యపువృత్తిని నేర్చెఁదో ల్తనే!
ఆరయ నీకు రెండుసమమా? నృపకోటియు సేవకాళి
[యున్ ? ౬౫

చ. కిలకిల నవ్వువారలకుఁ గ్రించుదనంబదియుండ దందురా ?
మలమల మాడువారలకు మంచి మొకప్పుడు లేదటందురా?
కొలకునఁ దమ్మిమొగ్గరవి గోష్టివికాసముసూపి, చంద్రు వె
న్నెలలను మూసికొంటఁ గననేర్తుముగాఁ బ్రతిని త్తెమిఖ్యా
[లకా. ౬౬

మ. ఎటులో నాలుగురాళ్లు తెచ్చుకొని తానిల్లాండ్రలో జక్కఁగా
గిటిలో కాలముబుచ్చు నీ మనుజుఁ డాశాపాశ బద్ధుండునై
నిటలాక్షున్ జయయించు సర్వనయమున్నెంతయు నెత్తె మహో
త్కటతన్ నెగ్గెడి భారతానవిషయున్; తానేడి? తం
[శ్రీశరా । ౭౮

నిర్వచనములు

చ. పఱిగెడుఁ బొత్తముల్ పదులు వందలు వేలు ధరాతలంబు [నన్;
బఱిగిన యంత వాని గల భావము లన్నిమనంబు కెక్కునే!
తఱిమి కనంగ నెమ్మనము దానికి నిమ్మగు భావమేది యూ
ది, రహానిగొల్పి యుంపిడుకొ, తీవ్రతనాయొక పొత్తముల్
[గొనుక్. ౭౯

చ. బ్రతికిన కాలమన్నఁ బదిరాత్రులు తొంబదియేండ్లుగావు, ఈ
క్షితిపయిఁ దానుజేసిన సుచేష్టల లోకముగన్న మేలు కొ
ల్తు; తగదు లెక్కపెట్టుకొనఁ దాను సదాతనపొట్టకూటికై
కుతలము చుట్టివచ్చినన్ ధనముకూరిచినన్ దిశలావరించి
[నన్. ౭౬

చ. రతనములున్న సంద్ర మల రత్నములన్ విరజిమ్మ దొడ్డు [నన్,
రతనముకోసమై మనము రాక్షసులట్టుల మున్గితేలి యూ

ది తెగువన త్తగా నలయు; దృష్టికిఁ జిన్నగఁ గోఁచునట్టి దు
త్తే తెలుపునుస్సు గానిపడిఁ బోకిన నుండను నింపదెద్ది
[యున్. ౭౦

ఉ. విన్నది విన్నయట్టులుగ విశ్వసనీయ వినోదించునాతఁడుఁ గే.
కన్నది యున్నయట్టులుగ గద్దనఁ జేసిన గోరివాఁడు తే,
తున్నది యున్నయట్టులుగ నెంచును నెంచెడు వాఁడు తో
[…కం
డెన్నఁడు నెంచు సత్యముగ దృష్టినిగన్న ది నూపడిన్వ
[మున్. ౭౧

ఉ. కోరినకోరి కొక్కటివి కొంచెముకీఁకనఁ గొండలాగు తా
నారయు మానవుఁడు: మొదకయ్యది యయ్యదియెల్ల మిత్తి
[నిన్
జేరెడునంచెలుంగడుగ; సిద్ధపడున్ బ్రతిదానికోసమున్;
మేఱయొకండు నెట్టుకొని మేదిని మేటిగనుంట యొప్పు
[మున్. ౭౨

ఉ. శేలొకటిట్టుకుట్టునెడ తీవ్రపుబాధగదన్న చాల నే
పాలన పాలనన్ డిగదు; అంతకుమించును బాముకాటు,
[ప్రా
ణాలనుదీయు; పెద్దపులియంతకు మీఱునదొక్క చెంగునన్
గోలపమ్ముంబమున్ ; జగతిఁ గ్రూరతకున్ మితిలేదు మూడే
[[illegible] ౭౩

చ. బ్రదుకున కెన్ని యాదరవులఁ గనువారలొ వాని లెక్కసే
యఁదరమె? పంట్లుధాన్యములు కాయలుకూరలు ద్రవ్య
[తేష్లక్లో
ష్లు; దినదినదొక్కటున్న? యెవరుఁ సముద్యమముత్స్ర
[మున్ కిశే
బ్రదికెడువారు; వాయుకిసిబంధము నెట్టుక వచ్చువాడు తే
మదధిఁ తిమింగిలంబు తిమినూరక మ్రింగుచుఁ గ్రొవ్వ
[సూపదే! ౭౪

చ. వదలదు మోహపాశ, మెదఁబాయదు పుత్రకళత్రచింత తా
బ్రిదులదు కాంక్షపంచఁ బెనవేసుకపోయిన ముష్టిత్రాడు; చూ
పుదిగదు గద్దె క్రిందగల భూమికి; ఉన్నము పొంతబోదు బు
ద్ధి, దొరతనంబుకోసము వధింతురిహారింతురు తోఁటిమాన
[వుల్. ౭౫

ఉ. మంచిలభింపదాని నిలమానవుడే సమకూర్చుకొన్న వాఁ
డంచునుతింత్రు; చెడ్డయినయ్యది దేవునిచే ఘటిల్లె నం
చెంచివచింతురియ్యది మహీతలమందున నెల్లనాటిలో
మించెడు నైజభావము, భ్రమించు స్వభావమహత్త్వశంబు
[లుల్. ౭౬

ఉ. పిల్లలు వానచూచి, యొకవేడుకఁ జేతులుసాచి యాడుదుర్;
గొల్లలు వానకుఁ జడిసి గొంగళికప్పుకలోయడాగుదుర్;

ఫుల్లములౌ సరోజములు పొడ్చెడుసూర్యుని మెండవేడి
[మిన్;
మల్లెమొగాలఁగల్వలు గ్రమంబుగముగ్గునవర్కుఁడన్నచో.
[౭౭

ఉ. ఆవదిదూడకై కడు బ్రియంపడి వత్సల భావమూనుటల్
వావిరిబుట్టుబుద్ధి నిజలక్షణమాత్మకు నింపుసొంపు; కా
దావిధిసేడకై యుదయమందున ఛాందసురాలువోవుటల్;
లేవిటప్రేమభావములు లేవిటనైజపుటీను సంభ్రమాల్.
[౭౮

ఉ. బీదలుబీదలై యకట పీనుఁగుడ్డలుదాల్చియుండఁగన్
వీథినిబెద్దమిద్దెఁ దనవృద్ధిఁ గుబేరునిభాతినుండు వా
డాదరభావమూనవలె; నాత్మ నెఱుంగవలెన్; దుదిన్ దె
[వ్రుల్
మీఁదయితన్ననయ్యొలికి మెట్టునఁ జేరుచుమిత్రియంచు
[నన్. ౭౯

ఉ. చాకలి బట్టలుస్సురని శబ్దముసేయుచుబల్లమోదగా
నాకలిదీరునా? యతనికాకలిదీరగనన్నముంట యీ
లోకమునందు ముఖ్య, మవలోకన సేయగ వెట్టిలేదుగా!
చాకిరియేదియైనభువిసాగదురా తగుభుక్తిలేనిచో! ౮౦

ఉ. కోడలినత్తతిట్టు; మఱికోడలో? యత్తనురట్టుపెట్టు; నేం
దోడలుబంధులౌను మఱియోడలబంధులువచ్చు; దిప్పలన్

బాడగునేరు, లోక్కొడలఁబట్టణముల్ నశియించు నేళ్ళ ;నీ
ల్గోడికఁబాఱు నోక్కొడల; నొక్కటివేరముగారహాస్యముల్.
[౮౧

ఉ. ఎందఱురాజులున్నఁగనమేమఱి యందఱుబిక్షులన్ బఢన్?
ఎందఱుపుష్టిగున్నఁగనమేమఱి యందఱునీరసస్థులన్ ?
ఎందఱుకల్మినున్నఁగనమే మఱి యందఱు లేనివారలన్?
ఎందఱుబుద్ధిగున్నఁగనమేమఱియందఱువెఱ్ఱిలోకులన్? ౮౨

ఉ. పేదకుఁబేద యీశ్వరుడె; వెఱ్ఱికివెఱ్ఱియునీశ్వరుండె పో!
కాదనుచో జగంబెటుల కర్తరయై యవినీతిస ద్రయై
"నీదయనీద" యంచును గణించెడు నీశ్వరనామమొప్పు
[డున్?
లేదుమతంబు, లేవునిజరీతికనంబడుదివ్యరూపముల్. ౮౩

ప్రకృతి

ఉ. మండెడుసూర్యు డుత్సుకతమానుల,రానుబ సంజవేళలం
దుండుఁగదన్నసొంపుగఁ బయోనవమింతయు లేకపోయినన్;
మెండగునీటిమొండ వఢి మేకొని వెంటనె మాయమానుగా
యండజముల్ సరీసృపములావులు మేకలు సందడింపఁ
[గన్. ౮౪

చ. అడవిఁజరించు పెద్దపులికందపుఁజర్మము వెట్టినావు! దా
నిడవులులో సగంబయిన నేరదుగోవ్రుభమింపఁజేయగా;
పుడమినిగేకికిన్ మిగులపొందగు సింహము గూర్చినావు! దా
నిడవులులో సగంబయిన నేరదుగా చికపూడిపోనగా! ౮౫

ఉ. వానపయిన్ బడన్ మొలక పచ్చన లేచుచుఁ జల్లఁ జూపులన్
గోనకులచ్చిరైమె వెలయు; గోప్యముగాడె భవన్మహాస్తిక
జ్ఞానముగోచరించుటలు! సల్లలితంబులు పూవులాపయిన్
మానితముల్ ఫలంబు లసమానము సేవఁ దలంపఁ బిమ్మ
[టన్! ౮౯

ధర్మపన్నాలు

ఉ. కమ్మనిపాలుగాయగను కమ్మనిమీఁగడ దేరునట్లు, వా
క్యమ్ములు సెప్పువాని హృది కర్మముదప్పనిదైన, వానివా
క్యమ్ములునున్ సుబోధలగుఁ; గానియొకన్ గణుతింప
[రెవ్వరున్;
పొమ్మని బ్రువ్వనాడుదురు బుద్ధొకటున్న దె నీకటంచు
[నున్. ౯౭

చ. కవనము ధారగా వరుసగాఁ దనయంతనరావలెగాని
[యొక్కచో
టవిసుగుచేతగూరుచుని తాపుపయిన్ గలముంచి యూహకై
మిపులఁ జదల్ బయల్ నెమకి మేదరిబుట్టలనల్లునట్లుగాఁ
జపులకొఱన్ రచించుటలు సంతసయా? మదికిం బ్రశాం
[తియా? ౯౮

ఉ. బొమ్మలు వ్రాయుటన్న నొకపొల్తుకనో నగవానినో సదా
రమ్మని నిల్వఁబెట్టి యలలక్షణముల్ గని వానిబట్టి సం
చిమ్మెయి నమ్మెయిన్ జరుపుటే? మొదలోపలి కల్పనమ్ముఁ
[లన్
జిమ్ముచు రంగులన్ దెలియఁజేయఁ బ్రసిద్ధముగాని యుద్ధ
[రన్. ౮౯

శా. తేయాకాదుల ద్రావరాదు; మనయీ దేహాలకుం బాపు తేఁ
బ్రాయంబెంతయు మూఁదుగా; ముదిమినిన్ రాఁజేయు
[వేగంబుగాఁ
తేయాకాదులకంటె, నీరములనున్ దీయంబుగా ద్రావు,
[టెం
కాయంగొట్టుక త్రావు, నిమ్మరసమున్ బానంగనౌ మిత్రు
[డా! ౯౦

చ. మనసెటుపోవునో యటుల మళ్ళఁగనీయఁగరాదు; తిన్నగా
ననడుపఁ దీయనున్ వలయు; నూతనముల్ గనవచ్చు నిత్తె
[మెం
దును; ఎవిమంచివో యెయవిదోసములో తగచర్చచేసిముం
దునకును సాగుచుండవలె; దుర్ఘటమీనడ లోకయాత్రలో.

ఉ. నేరము సేయకన్న; యవినీతి వెలంగకుమన్న! నేరముకే
నూరకుమన్న! మిథ్యమును నోటను బెట్టకుమన్న ! నెవ్వరిన్
దూఱకుమన్న! కల్లుకయిమ్మను మాన్చుకుమన్న ! జారతన్
జోరతసంచరింపక యశోధనమార్జన సేయుమన్నయా! ౯౨

నాలుగువర్ణాలు

చ. ఉపనయంబు, పెండ్లిలిమహోత్సవ, మింకను గార్య,
[మన్నిటన్
వపుధపళాలుగొట్టుటకు బమ్మలు నేటిదినాల నంతె! వే
దపఠనమా? స్మృతుల్ చదివితద్దయునర్థముసక్కఁజెప్పటా?
టపటపవాగువార లెదుటంబడిపైసకుదొడ్డిమూకలై. ౯౩

ఉ. వాజికి జీనుసున్న, మఱిబాహువులెక్కఁడనమ్ముసున్న,సు
న్నాజినినిల్చిపోరుటలు, హాసమెసంగగఁ గోరమీసముల్
గాజుసులోచనాలును మొగాలనుబర్వఁగఁ దీసిపోరు మా
రాజులుభోజనాలఁ; బరరాష్ట్రమువారికిఁ బూతరేకుగా! ౯౪

ఉ, కోమటులన్నమున్నయది కోటికిపడ్గను నెత్తి గొప్పనున్
గోమునుజూఱగొంట, మనసూత్నయుగంబున నెన్నిసార్లు
[దా
నీమముగాదివాళను గణించెనొఁ గీర్తినటన్న వృత్తమే
పాముతయయ్యో; వర్తకవిచారముసున్నగదన్న శంకరా! ౯౫

ఉ. నేలనుదున్నువాడొకడు, నేలఫలంబును భుక్తపర్చుకొం
చీలుగువాడు వేఱొకడు; ఇద్దఱిమించి కరంబుగొంచునుం
బాలనసేయుటింకొకడు; బాపురె! నాలవజాతివారి యా
గోలకుమేలులేదిలను గొల్లను గుప్పెయుతన్న యేకటా! ౯౬

వేషభాషలు

శా. పెట్రోల్ బంకులుపోయి యీపయిని కాఫీబంకు లేవచ్చెబో!
నిట్రాటట్టులనీవు నిల్చబడియట్లా నింపాదిగానోటితో
"గ్రొట్రా"యన్ననుచాలు, గొంతుకలో కుచ్ కుచ్ గా గరమ్
[గా మొగ
మ్మట్రాకాంతిల ధారగాపడును సుమ్మా! లేవురాయోశ్ర
[మల్! ౯౭

ఉ. చంకలద్రైకలోసొగసు చంకదద్రైకద? వంకకొప్పులో
పొంకమువంకదాతలద? పూర్వపుఫాషను నేటిఫాష ని
ట్రింకనువచ్చు ఫాషను మహీస్థలివాదము చేసికొంచు ని
శ్శంక నెఱుంగ లేరకట సాధువిచిత్రపుసృష్టిభావముల్! ౯౮

ఉ. స్వేచ్ఛయటంచు గంతులిడువీరలెకాని, మనంబులోని స
ద్వేచ్ఛలు ముందుజంపునెడ స్వేచ్ఛయటన్నదితాన పుష్ప
[పుం
గుచ్ఛముపోల్కి చేవడుచు గొప్పసువాసనలన్ రహించు
[నం
చుచ్ఛమనస్కులై తెలియనోడుదు రేలొకొ నేడుమాన
[వుల్! ౯౯

అ నం త ము

చ. మరణము ప్రాణికంత; మలమార్గము కంతము కంచె, భూమికిన్
శరనిధియంత, మంబుధికి నాన్ నభ మంతము, సూడ నెందు నేన్
దొఱకును నంతుపొంతు; కవి తోఁచక వ్రాసెడు పద్యపంక్తికిన్
దొఱకదుగాక! కలమున్ బనికట్టుక యెవ్వఁడాపెడిన్? ౧౦౦



రచన అప్పటప్పట 22_2_1932 నుండి 20_5_1932 వఱకు	సర్వంసంపూర్ణము	స్ఫురణ ఐహికాముష్మిక మహాప్రపంచము



కందకుక్షి

(కవి)

కవికొండల వేంకటరావు

అనుబంధ కందార్థము

చిందము, మాకందము, గో
వింద. మ్మరవిందము, సువివేకానందం,
బందము, హృదయ స్పందము,
కందము, మకరంద, మాంధ్రకవిబందము, కను !

అతని తోడను కలిసి నిపను,
తెనుగుబాసను తీపి తెరలు వాని కేను,
కణుగు బెణుగు లేక కాలం దేశములుఁ జను,
కవిబందముకను,
అతనితోడను కలిసి నివను.

క॥ వే॥ం

8-2-1946

శ్రీరస్తు

కందకుక్షి

కవికొండల వేంకటరావు

క. తేరెక్కెడు వీరునకును
సారథిగావలయుఁగాని, క్షేత్రస్థలిఁ బదసం
చారము సేసెడువానికి
నేరువలయు? దారిచాలు, నిదిగో దేవా! ౧

క. "భారంబెవనిది? మాతకు
నీరంబులనిచ్చి, ఘటము నిర్మింపనిచో?"
"సారాసారవిచారా!
నీరదమునకేఁబడిన దె? నీకునునంతే!" ౨

క. "పారంబెఱుఁగునె ముత్తెము
ధీరుఁడు వలనెత్తి దులిపి తీయకయున్నన్?
కారణరహితోంకారా!"
"ఆరయుమా స్వాతిచినుకునకునాతపముక్." ౩

క. "నీరవసుఖ మెచ్చోటను?"
"వారిధి భంగాలు మఱలు పంథను శాంతా!"
"కోరిక లెచ్చోనుండవు?"
"మారుని దహియించు రుద్రమహికడ దాంతా!" ౪

క. దార, సుతాదుల మర్మము
దారమునకు సూదికిఁ గలధర్మముఁబోలున్;
జారించిన దూరించినఁ
గారుతనకు; పేకబిళ్ళగానమె తుదకున్ ? ౫

క. "నీరదివంకర దిరిగిన
నీరంబుద ? యిసుకద ? యలనేరము చెప్పుమా !"
"నీరము నీరధి గలియును ;
తీరంబులఁ గలియునిసుక ; తెలియుము గర్మన్." ౬

క. "ఘోరదరిద్రత యెవరిది ?"
"సారసబంధితములైన షట్పదములదౌ ;
సారసజాతా శ్రీ హరి
పేరురమున, ముక్తిగొన్న, నెసలవనికటా !" ౭

క. తారలు పొడిచే దెవ్వఁడు ?
తారలలోఁ జందమామ తగులుకొనిన వే
దారులుదీసే దెవ్వఁడు ?
ఆరహిసిన్ రేయిజఱపు నందమెవనిదో ? ౮

క. వీజిడి వ్యాఖ్యానంబుల
సూరిజనుని వాగమృతము చూఱగొనుటెటుల్ ?
ధారాధరపుంభారము
గోరాడెడు గొఱ్ఱెపోతుకున్ దెల్లంబే ? ౯

క. కీరము పలుకులు పలికిన
నేర్పె నెవ్వండోయనఁ గనెగడు ధరిత్రిన్ ;

నారీమణి మర్మములకు
గూరిమియే ప్రాపు; గురుని గోరండదురా! ౧౦

క. మొగులున మెఱుపురహించుచు,
సొగసుగ వర్షంబుసూపు; చూపుజగమునన్ :
తగుసుజ్ఞానంబట్టిద ;
పగలెంచు మనలోనివాని ; పగలెంచుఁ బరునిన్. ౧౧

క. "ఇది పగలిది రే" యనుకోఁ
జదలమొదలు సూర్యుభాతి, సరిగ "నకాలం
బిది, కాలంబిది," యను, తెలి
వెదియే నీయంగనుండదే? — కనుదానిన్. ౧౨

క. నరుభాషనరుడు తెలిపిన
నఱపులజంతువులు, పక్షులారజములచే,
మెఱపులమేఘంబులు, ప్రభు
నెఱిగించెను; నెఱుగనిదెది? యెఱుగుఁజనంబుల్. ౧౩

క. కొలిచిన విగ్రహమయ్యెడుఁ
గొలవనిచో శిలయయగును ; గొప్పమనమిషన్
గలిగెడుఁ గొండొకదానికి,
పలుకదు రా రాయి, తినదు పళ్ళ ఫలంబుల్. ౧౪

క. మనుజుడు గడు ననుకొనునెద
దనకుంగలబుద్ధిచేతఁ దాదొరననుచున్ ;
దనబుద్ధిని బహుబుద్ధినిఁ
జనదుర భేదింపఁ, బహువ్రుసత్తాపసియో. ౧౫

క. నరునట్లె పశువు మెసవును,
నరుబలె నిలుచుండి పొలమునకును నదియుఁ
వెఱగునఁజూచును నాగన;
మఱయుదు బశువిశునన్న యపవిడ సబతో? ౧౬

క. మబువేసినంత ప్రొద్దును
ప్రభలేదను పోల్కిఁగాదె, ప్రాపంచసుఖా
నుభవమునను బడి, యజ్ఞత
నభవుఁడు లేడనుట వాని యజ్ఞమఱచుటల్. ౧౭

క. దబదబవానలు గురిసిన
నభమునకొక చుక్కఁపోదు; నాదము సస్య
ప్రభవము సర్వము భూమికె;
శుభకృతు లమ్మాడ్కిఁ బ్రమోగిక్షోణిఫలించున్. ౧౮

క. బురదను బెరిగిన పంకజ
మరయగనఖిలాంశుడయిన యనుఁగనితోఁ జు
ట్టఱికము వడసిన దనుచో
బురదపయికిఁ జిమ్మ కాదు; పొరిసురభిళమై! ౧౯

క. కవనంపు నవరసమ్ములఁ
గువకువమను పత్షిహాతఁ గోరికలున్నె?
అవిరళమనోహారముగు
చు, వెలయు; దివ్యమగు సృష్టిచోద్యం; బంతే. ౨౦

క. తల్లోని నాల్కఁపలుకులు
ముల్లోకములకగుపనుల ముందెంతలురా ?

మొల్లోతునీళ్ళఁ దడిమిన
జల్లపడదు, పరిగెపడదు, జలధిచోఁ జ యెటులో ? ౨౧

క. కల్లమ్మనంగఁడుండును,
చల్లమ్మగ, వీథివీథిఁ జరియించుచు, మేల్
చల్లోయని యఱవపలయు :
వెల్లడి సేయుమురఁ తఱచివిజ్ఞానంబున్ ౨౨

క. ఉల్లంబు బత్తి నెగడదు
పుల్లని పులిహోరలుతిని పూవులు చుట్టన్,
ఒళ్ళదినల్లఁబుట్టిన
అల్లోనేరేడు పళ్ళ యాహారమునా ? ౨౩

క. నల్లికి నెత్తురు సత్తువ
యుల్లికి వాసనలుసత్తు, వూరూరెగిరే
పుల్లాకుకు సుడి గాడుపు
లిళ్ళ వెనుక సత్తువిచ్చు, నెవరెంత్రుహరీ ? ౨౪

క. పిల్లలు బడిలోఁ జదువుచు
నల్లఱిసేయుటలులాంటి దరయుచు సృష్టిన్
ఉల్లంబుంచియుఁ దప్పులు
కొల్లలుగా జేయుచుంట ; కుఱ్ఱవృగాకోయ్. ౨౫

క. నీళ్ళనుబుట్టిన యగ్గికి
నీళ్ళచలువగుణము లేదు, నీళ్ళకుఁబైఁబై
వెళ్ళెడుగాలికిఁ జల్లన ;
మళ్ళిఁగనఁగ నగ్గిగాలి మైత్రిఁ జెలఁగెదున్ ! ౨౬

క. కాలో చేయో వంగిన
నాలోచించెనవు దేవు, నందాకను నీ
వే లోకము లోకము నీ
దేలాగన్న మచ్చునెగిరెదవునరా! ౨౭

క. "హాలాహల మెటఁబుట్టెనో?
"పాలాసముద్రంబులోనఁ బర్వేందుముఖీ!"
"ఆలీల యేమి మేలిటె?"
"ఫాలక్షునకయ్యెనంట పాయసముగ నే! ౨౮

క. నేలది పచ్చికమోసిడి,
గోలను దిననిచ్చి, తాను గోరదు పాలన్,
నీళులు మబ్బులఁ బడసెడు ;
ఏలలి నెవరికెవ రుపకరింతురొ కనుడీ! ౨౯

క. కుక్షింభరత్వమునఁ జను
మక్షికముకు నశుచివస్తుమార్గమె దొఱకున్;
అక్షీణమధువుగాని మధు
మక్షిక మితరులకు దాచ, మన్నించు బుధుల్. ౩౦

క. చేయెత్తు శిరముకును నై
హాయసమందంగఁబోదు ; అందఱమొకమే
తాయెత్తు కట్టుకొన నీ
యాయువు సాధింపఁబోన; రందఱమొకటే. ౩౧

క. కోయఁగ గాయలు చేవడు,

ప్రాయమురా, మనసిచ్చును,
న్యాయార్జిత విత్తము మది హాయి నమర్చున్. 3౨

క. లోయల వానలు గురియుచుఁ
కాయకసరు, పచ్చగడ్డి కనబడునంతన్,
మేయగఁ బశువులు మూగియుఁ
గోయిలలటుఁ గొలిచి చన్నకూరుములిడునే? 33

క. ఏ యిండ్లచుట్టు చూచిన
వాయసములె కాని, యవ్వి పాడునె చక్కఁగా?
వాయసములు దవుదలుమగఁ
బోయిన పికములను వినగఁబోలుచు కుజ్జా. 3౪

క. మాయడ్డ మేమి లేదని
చేయడ్డము దీసికొంచుఁ జెరువున నోప్పి
పేయసి నిలువున నిలబడ,
ఛాయడ్డమటన్న నల్లసామి యెవరురా? 3౫

క. కోయిల కూసినదంటే
కూయించనదింక నొక్కకోయిలచేతన్;
మాయింపదు తనతో ధ్వని;
సాయంతనమందు విన్నశర్వరిగడచున్. 3౬

క. పేగదిమఱువని వారికి
రాగంబులు, తీఱి యేమ్చు రాగంబులురా!
పేగది మఱచినవారికి
ఛాగములును యోగములును సన్యాసమురా! 3౭

క. సాగరునకు తీరము బో
లేగతి నెన్నెన్ని నదుల కేలికయైనన్ ;
మేఘమునకు దీయము బో
మూగుచు నది సాగరునకు మొఱసినదచినన్. ౩౮

క. కాగిననీళ్ళను జన్ని
శ్లేగతి పోసినను గలసి యొసగును నీళ్ళై ;
సాగదటు పాలతోడుత,
నాగవలయుఁ జల్లకాఁచినంతను పుల్లా ! ౩౯

క. ఈగను దోమను జతయెటు?
మూగియురిసికొంచు రోగమూలములగుచున్
భాగస్థులు కల్గినగాఁ
గాంగద ! దుష్టుల ప్రవర్తనము జతయంతే ! ౪౦

క. జ్ఞానం బెవనికి లేదో
యానరుహృది నంధకారమతివికృతమ్మై,
తో నరుదెంచెడు వానిన్
గానడు, సరిఁగాననీడు, కలుషవిదూరా ? ౪౧

క. వీనులకు విందుగూయుచు
కోనముఖరితంబు సేయు కోకిలకొఱకై
మ్రాని కొనల నెమకు నపుడు
కానఁబడెడు కాకములను గనరఁ బికమెకీ ? ౪౨

క. జ్ఞానికి నజ్ఞానికినిఁ
స్థానంబుల భేదమరయఁ జాలరు జనముల్,

మానితపునుముల నాడగ
జ్ఞాని వెలయుచుండు; బహుమజనుడనిపించున్. ౮౩

క. వానలు పడ్డపై భువి సు
జ్ఞానుల యవతగణముచున్; సస్యములకునై
ప్రాణులనవి పోషించిన
మానసముల వీరు తెలివి మాటలఁ బ్రోతుర్. ౮౪

క. ప్రేమను బుట్టుచు జగములు
ప్రేమను లయమందుచున్న వెరవు దెలియుమా ?
క్షేమంకరుడగు నీవ్వాను
నేమాయోపాయమైన ప్రేమప్రభయే! ౮౫

క. కొండెక్కు వాడొకొక యెడ
ముండులపొదలూత గొనెడు పోలిక దేవా!
చండతరములయినను నీ
దండనములుఁ దలనుదాల్తుఁ దలగనువాలగన్. ౮౬

క. తొండముగల జంతువు దాఁ
జెండిమెసవుఁ దూండ్లుపూలు చెరువునఁ బడుచున్;
తొండముగల గణపతి యో
దండకుఁ దెమ్మంచుఁ గల్వదండలు దాల్చున్. ౮౭

క. సౌందర్య మెంచుగాంచిన
నందందునెకంచె కాయునట్టుల, నీతుల్
డెందంబుగాయుచుండును;
దుందుడుకుపుణుక గులాబిఁ దొట్టిన దేముల్ ? ౮౮

క. అందంబుకొఱకు స్త్రీ
నిం, దమిగూడు నెడ నింటి నియమము వసమే?
ఎందే నెఱుగుము సృష్టిం
గ్రొందామరఁ జేరు తేటి గూటి నిలుచునే? ౪౯

క. కందమునఁ దప్పుతడముట
సందెట జవరాలికొంచు సవరించుమిషన్
అందెలలోఁ జేయుంచుట,
సందుచూచి చేయిపైకి సాగించుటలున్. ౫౦

క. విత్తము హరించుచోరున్
గత్తరసేయంగవలయు, ఖండింపవలెన్;
చిత్తము హరించు దేవున
కత్తనువతగానిదెయని యర్పింపవలెన్. ౫౧

క. పిచ్చెత్తిన నరునుడువుల
పచ్చిబూతులాడువాని పలుకులలోనన్
అచ్చులు హల్లులు వినబడు;
అచ్చపుభావములు కొదువ యంతే సభలో. ౫౨

క. తిత్తిరిపోతము తనకా
లెత్తుచు నాకసము నిలుపనెంచు వితముగా,
బత్తుడు గుడి గట్టించుచుఁ
గ్రొత్తగ విగ్రహముపెట్టి ఘోషింపఁబరున్. ౫౩

క. పప్పున్నద యుప్పున్నద
ఇప్పొద్దునఁ గూరగలద యేమే? యనుచున్;

ధప్పళమును వడియమ్ములు
తప్పక వేయించువాడు తగుగేస్తుండన్. ౫౪

క. పెట్టేమి పెట్టఁగోకిల
పిట్టకొమను జేరి పాడు వేడుకమీరన్?
తుట్టతుద నొగరు చిగురెగ!
ఎట్టెట్టిమిడ్డసుకవి యొసగించు నుడిన్. ౫౫

క. నిప్పులవి యొప్పియుండిన
నుప్పతిలదు దీపకాంతి; యొకచిటివత్తిన్
జప్పున నంటింపగనే
ఎప్పుడవెలుగే! తెలియుడిల దృఢమతివారిన్. ౫౬

క. పిట్టుపరివీధి నెగురన్
జెట్టుపలను విప్పియార్చుఁ, జెట్టుపయునిదాఁ
బట్టూని నిలుచునప్పుడు
గట్టిఫలముఁ గొఱుకు, కర్మ కౌశలమంతే! ౫౭

క. బత్తాయికాయ నొలుచుచు
బత్తిని దేవునకు బెట్టఁ బడయగవచ్చున్
అత్తొనలఁ గొన్నితొనలను;
అత్తెగువను నొలవకున్న నర్చకుఁడిడునే? ౫౮

క. ముచ్చెమటలోడ్చు నంతట
వచ్చిన నొకకొత్తకాసు వచ్చును; రాదే
పచ్చిపులుసులో మిర్చికి,
పచ్చిచేపకున్న కొదవ పాటట్టిదిరా? ౫౯

క. నిత్యానందంబెవనిది?
సత్యాన్వేషణపరునిది; స్వార్థమునంగన్
బ్రత్యేకతయను నెఱుగడు;
అత్యంతంబతని దృష్టి యఖిలమునిండున్. ౬౦

క. సరసత సౌందర్యప్రభ
గరితకుఁ గోకంచుద్రిప్పి కట్టరురాబో.
దరయమె గరగలఁ గోకలు ?
మెఱసి మెలగవలయు మాననీయపు మనికిన్. ౬౧

క. చెఱుకునకుఁ దీపి వేఱుగ
దొఱకదురా, చివరదవ్వ దొఱకదురా మా
ధుర్యరహితి నమల దొఱకునుర !
అరయుమి జీవనము తీపియవనిపైనెరా ! ౬౨

క. సరసత చక్కఁదనమున్
తరుణత్వము మధురకంఠనాదము సతికిన్
వరు నాకర్షింపను నుప
కరణాల్, నిలువవవి, ప్రేమొకడకు నిలబెట్టున్. ౬౩

క. బురదన్ నీటన్ బుట్టియు
సరసిజదళమంటనీదు జలమునసటినిన్,
నరుడా ! యవ్విధమున నే
ధరసుఖములఁ గష్టములను దగులూనకుమా ! ౬౪

క. ఎఱుగుదె నీభార్యనుమును ?
ఎఱుగుదె నీబిడ్డలమును ? ఎఱుగకయున్నన్

పెరిమ ఋషుదు వారి మొసల ;
ఎఱిగిన భగవంతు నుఱిగి ప్రేమింపనయో ! ౬౫

క. తరుణావయోవిభవము గాఁ
దరుణీమణియందు మనసు దగిలించినటుల్
పరిపాక కర్మమునఁ గన
మఱిగెదురా దేవు చింత, మానవురనరా ! ౬౬

క. పులికిం గ్రౌర్యము మిక్కిలి,
చలి క్రౌర్యము దానిమించు; జలిచే వణికే
యలనాయకు గవయని చెలి
పొలయలుకనుజెలగు క్రౌర్యము పులికె చలియా. ౬౭

క. తలచిన రాముని దలపుము,
కొలచిన సీతాసమేతుఁ గొలువుము మనసా !
పిలచిన కృష్ణుని బిలువుము
నిలిచిన యాదవకిశోరునీడ నిలువుమా ! ౬౮

క. తెలవారునంత చూడగ
వలయునురా సూర్యదేవు బాలకిరణముల్.
అలకిరణద్యోతులఁగన
తెలవారెను, మనమొగాలు తేటంబడెడిన్. ౬౯

క. వెల యెఱుగని వానికి శిల,
వెల యెఱిగిన వానికి మణివిధము గదోయీ !
తలపోత కొనని వాడును
తలపోతం గొనిన వాడు ధరణీశుఁడురా ! ౭౦

క. రావికి వేపంగలిపిన
రావిరవళి వేము సేతరాదయినను గా
జీవకళను విను రావిన్ ;
గోవిదు సద్గోష్ఠిచేరి కొలువుమునన్రా ! ౨౧

క. గాధకుఁ గారణము సుగను,
బాధకుఁ గారణమునడిగి బాపుము పలువన్ ,
బోధకుఁ గారణము సుగను,
ఆధికిఁ గారణమునడిగి యుపగింపు నెలన్ . ౨౨

క. ఏపగిది విడుచు బువ్వులు,
ఏపగిదిన్ బొందుచు జుక్క, లేపగిదిని ర
త్నోపలములు ధగధగమను,
ఆపగిదిన్ దివ్యచక్షువమరనగు నెవన్. ౨౩

క. సాధువుని సదావృత్తి క
నాధమవోవృత్తికిని గణనయునిచేరే ?
మేధావి గాకపోయిన,
మాధవుడే ధవుడటంచు మతినమ్మనిచో? ౨౪

క. నాసాపుటముల వాయువు
దీసివిడుచునపుడు దేని దెలియఁగ వలయున్ ?
రోసమున బుస్సుమనెను స
రీసృపముగాదు నిజశరీరమును సఖా! ౨౫

క. భోజనము నిదుర రెండును
తేజమునకు వలయు; హాని నేమర రెవరున్.

ప్రాఁజదువు చదువఁడొక్కఁడు,
యోజనముఁ జేయఁడొకఁడు యుక్తపథంబుఁ ౭౬

క. త్రాచుకు బాల్పోయుచు మన
లోచనముల ముందునుంచి లోకువసేయఁ
వేచక మానునె? యెప్పుడొ
వేచిపడగ నెత్తి కాటువేయు, విషమిడున్. ౭౭

క. చేదన్నది వేమునకా?
వాదన్నది దుష్టురాలి వర్తనమునకా?
స్వాదువుతిని చేదు తెలిసి
వాదించెడు మనకుగాని, పత్నికిగానీ! ౭౮

క. కూపమున బడిన వారిని
గాపాడన్ త్రాడువలయుఁగడ వలయునురా!
పాపమున బడినవారికొ
నీపాదము వెంటవెంటనే యుండుహరీ! ౭౯

క. రాదురదయ, లేదురదయ;
చేదురదలుపోవ నిన్నుఁ జెందుమురదయన్;
ఈదరినిం బాపుడవై
యాదరికిన్ బోదువేని యమభటులుఖిలా! ౮౦

క. కవటాకు తమ్మలమ్మను
జవరాలందిచ్చునంత చాలదు; తానుం
గవగాఁ గూర్చుని, సేవిం
పవలయు వరుఁగూడి మెచ్చి భాషించుచునుఁ. ౮౧

క. మఱిచెట్టుకూడదిగునెడ,
బరువగుకొమ్మలను నిలిపి, పడనీయదిలన్:
కరమున్ మగవాండ్రందుల
కొఱకని గడ్డంబు పెంచుకొందురు కొమ్మా! ౨౨

క. వినువీథిఁ బక్షి యెగిరిన
గుణము నినాదించి బోయకొట్టు స్థిరంబై.
చనబోదు పక్షితోడుత,
అనయమ్మటిదాత్మతత్త్వ మచలంబగుటన్. ౨౩

క. కులకాంత యెపుడు మగనిన్
వెలసెడునందంబుఁగూర్చి వినిపించవలెన్,
తలచుట్ట బెండ్లివిందులు,
తలచున్ శోభనవుఁ జీర, తలచున్ గాస్ట్రిణ. ౨౪

క. దీపంబు గాంతినిచ్చిన,
దీపములో నలుపెనదుమ; తెలివిజగమ్ముక్తె
యేపగిది నుపకరించిన
లోపలమన తెలివిలేమి రూఢియొసగ్రా! ౨౫

క. దేవునకు హృదయముండిన
దేవుని హృదయంబు రోదనదించుట లెచటో?
భావింప దీనులందున,
పావనజనకోటిమధ్య, పసిపిల్లయొకఁడా! ౨౬

క. కోపము వోయినవానికి
తాపంబావెనుకబోవు; తాపముతో సం

తాపముపోవును; లేదిక
పాపంబన; కోపతాపభావా లఘుముల్. ౮౭

క. పుట్టుకపట్టియుఁ బేరుం
బట్టియుఁ దాబమ్మయయ్యుఁ బరదారను వే
మిట్టిపడి బలిమిచేతన్
బట్టుటచేఁగాదె సెడియెఁ బౌలస్త్యుఁడుమున్. ౮౮

క. దున్నిన రైతుకు మన్ననె
మొన్నటిదాకానుమిగిలె; పూజ్యమదియు నేఁ
డన్నా! రైతేడ్చెడు, పడిఁ
గన్నీటికిఁ బొలముమన్ను కడలిఁ గలియగనే. ౮౯

క. చింతాకులు లగువారికి
సంతోషముగూర్చు మంచిసంగీతమనన్,
జింతాకులలోఁ గోయిల
పంతానన్ గూయునేడు, పరికింపుసఖా! ౯౦

క. శ్రీరంగ! రంగ! రంగా!
నారంగఫలమ్ము నీకు నైవేద్యము; నో
రూరంగ వలుచుకొనితిను;
గోరెంతును! నీదునోరు గొప్పను నెంతున్. ౯౧

క. "నీరూపమెంత? యద్దము
నారసికొనిమురియు" మన్న, నకట! తనియఁబో,
"నేరూపమైనఁ జూపున
దేరా? యయ్యద్ద" మంచు నెక్కిరిపింతున్. ౯౨

క. నీరధిని బోవునాతఁడు
తారనొకటిఁగుఱిగ గొనుచు దఱిలెడునట్లు, సం
సారమున జరుగు నాతం
డారసి కొనుచుండవలయు నాముష్మికమున్. ౯౩

క. పాఱునియెడ, పంచమునెడ
వీరునియెడ, భీరునియెడ_వినవేమి? మహో
దారునియెడ, దారుణునెడ,
నారయ, పరమాత్ముఁడుండు వ్యాప్తిమెఱయుచున్. ౯౪

క. ఊరెవరు గట్టినారలు?
పేరెవ్వరు పెట్టినారు? పెదబాబయ్యా!
నీరెవ్వరిచ్చువారలు?
కూరాకెవఁడిచ్చుఁ గూడుగుడ్డ యెవఁడిడున్? ౯౫

క. చేరాని పనులు చేయకు,
పోరిమివంకకును బుద్ధిపోనీయకుమీ!
ఓరిమి యెయ్యెడ వదలకు,
నారాయణపదకమలము నమ్మినిలువుమీ! ౯౬

క. శ్రీరామమయసునామం
బారామమయంబుసేయ నలరి శుకంబుల్
దారిఁగను సొంతఱెక్కల;
కారాకులకో? పెనుసుడి గాడ్పులె జరుగున్. ౯౭

క. నూరేండ్లాయుర్దాయము,
మేరువు బంగారమిచ్చి; మేనునకును దో

ప్పారం బీయని మచ్చగు
నారాయణునమ్మిగ యుడి నడతయుడనిచో. ౯౮

క. సూర్యునకు రెండుపూటల
నార్యులు మ్రొక్కేటివారు, అఘనాశనులో?
భార్యకుమ్రొక్కుచు – 'కాఫీ
కుర్యాత్' అనువారు; పొద్దుగొడవేలేదే! ౯౯

క. శ్రీరాముని సద్ధర్మము
ఆ రాధాధవుని కర్మణానుసరణ మెం
దారయ, దరుణోపాయాల్
భారతవర్షంబునందు భ్రాతృవరేణ్యా! ౧౦౦

రచన అప్పటప్పట 5–9–1932 నుండి 9–11–1932 వఱకు	}	★ సర్వాంసంపూర్ణము ★	{	స్ఫురణ సర్వసామాన్య ప్రవృత్తి

ద్విపదలాక్ష

(కవి)

కవికొండల వేంకటరావు

గమనిక

"హరివినోదము" "మన్మైక దైవసంప్రార్థనము" "శతఘా" "కందకుక్షి" లోని పద్యములున్ను, ఈ గ్రంథము నందలి ద్విపదలు 114 వఱకున్ను, 1933–1937 మధ్య "కల్యాణి" "చంద్రిక" "దేశసేవ" "దేవాలయప్రతిభ" "ప్రాథమికవిద్య" "ప్రజా మిత్ర" పత్రిక లందు తొలి ప్రకటనము గాంచి యున్నవి.

"నిరంతర ప్రార్థన పద్య" మన్నది ఆంధ్ర పత్రికలో 3–1–1925 తేదీని తొలి ప్రకటన మందియున్నది.

క॥ వేం॥

శ్రీరస్తు

ద్విపదలాక్ష

కవికొండల వేంకటరావు

అత్యుత్తముం డెవ్వండవని పైఁ జెపుడ!
సత్యంబుదప్పని జనుఁడుదలపోయ. ౧

స్నేహితుం డెవ్వండో చింతించి చెపుడ!
యూహించుకొని సాయ మొనరించు నతఁడు. ౨

ధనముగలందుకు దానంబు సేత
మొనసి మబ్బుగురిసి మొక్క పెంచుటలు. ౩

అధికారమున్నది యపుడెకమ్మనిది
దధివోలె నిలవున్నఁ దగులు, బుల్లంగ ౪

మంచివానికిఁ జూడ మహి యెల్లమంచె;
ఉంచినయద్దంబ యొదవించురంగు. ౫

చిన్నప్పుడే యూహ చిగురొత్తునదియొ
యన్నప్పుడదె రెచ్చు; అదివిత్తదియ. ౬

కన్నీళ్ళనాఁటని కట్టెడిచింత
చన్నీళ్ళఁబోవునాఁ సమయుఁగాలాన ౭

అది లేదు, ఇది లేదటంచు వగలేల,
మొదలెవ్వఁ డెదిగించె మోకఁగాలిసవి? ౮

పెద్దపులి కేశిషు విడివడెదిన్న ?
వద్దురాఖడింప వద్దుహంతకుని! ౯

మాణిక్యములు గని మఱుగుననాళ్ళ
మాణిక్యములుగావు మట్టిలోరాళ్ళు. ౧౦

రాతగెంతనికప్ప రహినాతగెంతు
ఊతదానికిఁ గ్రొత్తయొవ వెన్నిస్థాని? ౧౧

సూనృతంబులు చెవి శూలాలయైన
మానకుఁ జెప్పంగ మంచినోసమ్మి. ౧౨

అలగులాబికిఁ జెప్పనగురంగు వేఱె
కలదె? గులాబియే; గరుసమట్లుండు. ౧౩

నీతిగుమ్మముమెట్లు నీతియమెట్లు
బాధింపవుర తిరస్కరిచయంబున్న. ౧౪

పేదకుగుడిసె కుబేరుకుమేడ
మేదినిపైగాని, మింటమేఘాలె! ౧౫

తెల్లాఱునంతనే యెల్లాగుననను,
పుల్లాబ్జమునుజూచి బోధించుకోర! ౧౬

చుక్కలు లక్షలు, సూర్యుఁడొక్కండు
అక్కడా భేదంబు? అరయు రేఁబవలు ౧౭

కొండపై గుహ సాలిగూండ్లతోనుంటు;
గొండచీపురువచ్చి కోటసేటూడ్చు. ౧౮

కోయిలకేమిచ్చి కూయించగలవు?
కోయన్న అదియింకఁ గూయుగాకన్న! ౧౯

విధిలోఁ బడ్డాక విన్నదెవ్వారు?
విధివారేకారు, విశ్వంబువారు. ౨౦

ఆరంభమున కెవ్వ డగువాడొ వాఁడె
పారంబు చేర్చురా; పడవముంచేడ? ౨౧

దివ్యమా నీకృతి దీపించునేని
నవ్వయుం డగపించు; నగపడపెవుం. ౨౨

శుచికాక దేవుని శోధించుటరయఁ
బచిఁ జక్కెరిడకయ పాయసంగొసుట. ౨౩

తనలోనివానిని దగ ముందెఱింగి
మనలోని వాడంచు మహిఁజాటవలయు. ౨౪

చీకటిఁదడుమ వృశ్చికము గుట్టెను;
ప్రాకటంబుగ నేర్చి పలుకరా దేవు. ౨౫

వేదాలు, సూత్రాలు పేపురాణాలు
ఆదరి నాదంబు నాలింప నణగు ౨౬

ఒక్కొక్క మనిషిది ఒక్కొక్కతీరు;
ఒక్క దేవుని చేతనున్నారు మళ్లి. ౨౭

ప్రజ్ఞ నీకెంతైన పరిమేయము కంటె
తజ్ఞుండవవబోవు, తగదురా పొగరు. ౨౮

సూదుని తొలియెత్తు జూతుముగుప్రింక,
ఆరహి నారంభ మంతంబు నొకటె. ౨౯

లోని చీకటివిచ్చి లోకంబు చూడు;
పైని చీకటివిచ్చి పరమాత్మ జూడు. ౩౦

కేశంబుదీసిన కేశంబు గాంటి
దాశకు నంతంబు అగ్గి ముట్టింపె. ౩౧

చీకాకు పడుసెడఁ జెడునుగార్యంబు;
కాకి రెక్కలుచిక్కగా నెగురునదె? ౩౨

దాహమన్నా వాని దగ తీర్పకుండ
ఆహారమిచ్చిన నంగుడే దిగదు. ౩౩

మధ్యవచ్చిన మబుల్ మనదగవెపుడు;
సద్యోద్భవంబు లాచారాలు నంతె. ౩౪

పూసకుఁ జిల్లున్న పొదలదా పేను?
కాశిలో కల్లుమ్త్ర కదలదా గంగ? ౩౫

ఇవల గొళ్ళెంబుండ యెఱుగండు మూర్ఖు
డివలనే యేకుస్తు ఎవరు 'లోప'లను. ౩౬

నీదు చెడ్డతలపు నిష్ఠురత్వంబు
నీదులోపలబుట్టి నినుభువినేచు. ౩౭

దయకు సమానంబు ధరణి నొండేది?
స్వాయముగహృదిఁజొచ్చి సవరించుఁజేత. ౩౮

అంధత్వమన్నది యక్షినేకాని
బంధించు పాశలవాటు మానసము. ౩౯

మాటను మంతిని మర్యాదవచ్చు;
ఆటను పాటను ఆహ్లాద మెచ్చు ౪౦

బిడ్డలతల్లికి భిడియమెందుకిక ?
దిడ్డికంతవదలి తిరుగుగుమ్మాన. ౪౧

పిడుగుపడు టెవరు పిలచిచెప్పెరు ?
పడకుండ నది తప్పవలయునే కాని. ౪౨

కూళ్ళకువేళకుఁ గూడున్నఁజాలు,
రాలకు పోయికూడ రాజంగవలదు. ౪౩

సందుగొందులలోన చాకలిఖండ్లు,
సందడిబల్లలు సరసీరుహాల. ౪౪

వర్షంబుఁగురిసినవాడ నీకేమి ?
కర్షకుండందుండి కడకుదున్నుటయె. ౪౫

ఈరుపన్నిపోడవె! ఏమితీయుటకయి?
సారైన పాపిడా? చాలును ఈళ్లు. ౪౬

గంర్డకత్తెర యత్త గడుసుకోడలికి,
గుంర్డాయి యడ్డెట్ట గునపానఁబొడుచు. ౪౭

మహారాజునగ్గఱ మంచిమంత్రియున
అహిరాజుముందఱ నాడించుబుట్ట. ౪౮

వేగుచుక్కకు గాంతి పెల్లెంత నేర్పు?
సాగెమదాని వెకిలాడుసేరే. ౪౯

విందువిభులగాదు, పెట్టింక్షజపుగు,
మందులమ్మువాడు మాటిపీఁకఁ దిరుగు. ౫౦

ఎవరు పతివ్రత? ఇలఘనుఁ గూడి
కవిరితాంబూలంబు కరణినున్నాదె. ౫౧

సుందరి లోపాలు చూడ్కులఁ గనము;
చందురులోనల్ల చంద్రికనున్నె? ౫౨

వీథిని గూర్చున్న వెలదులఁ జూడ
పోదురు నత్తల పోల్కిలోపలను. ౫౩

కులకాంత నీతోడఁ గూడియున్నపుడు
పలుకకు పరకాంత ప్రశ్నను గూర్చి. ౫౪

ఆలిని మగడెంత యాదరించేడొ,
శీలతయాపెలోఁ జెలగునాపాటి. ౫౫

అత్తలు పుట్టిలు అలకగాని
తొత్తెక్కడకుబోవు? లొక్కనెత్తెక్క. ౫౬

ఆడది అంటేను అందముగాంత్రి;
ఆడది బోగంది 'అవిత్తె' ఆడింత్రి. ౫౭

పెదబాబు దగ్గఱ బేరమాడకుర
వదలరా పెండ్లాము వద్ద భిడియమ్ము. ౫౮

అందెల మోఁతకు నాధార మేమి?
అందెలా? సుందరా? యందంపుమోత? ౫౯

ఉయ్యాల యూపులో నూగేది తనువు;
సయ్యాట చూపులో సాగేది మనువు. ౬౦

హాయియన్నది యేది? యుపకార మొకని
కేయెడఁ జేయక యెందు మేల్గనుటె! ౬౧

సాధన సంపత్తి సంసారమునకే?
బోధపర్చుకొ యాత్మమోక్షంబు కొఱకు. ౬౨

దాచేది యెవరికి? దాచేదియేది?
యేచక్కఁగాలిలా గెసగింపుమనికి ౬౩

కురిసెడు వానదాఁ గురియుచునుండ
వరదనాపగ లేవు, వాననుజూడు. ౬౪

చెవులఁ బోగులుచుట్టి చెవులె యూపేర ?
చెవులతోఁ దలయెల్ల సిగను నూగింతువు. ౬౫

తీయనినీరంబు దివినుండి పడినఁ
జేయరుచక్కెర, క్షితిఁ జేతురుప్పు. ౬౬

కంచెకు నున్నని గడలుంటవటర?
మంచిముళ్ళుంటవి, మార్గమెఱుంగు. ౬౭

మెట్టెంత యెత్తుంటె మేదిని కంత
వట్టుండు బల్లంబుఁ పడగనెక్కుకుని ౬౮

వెఱ్ఱివాడంటేను వెఱ్ఱి యెవ్వరిది?
వెఱ్ఱి లోకానిది; విశదమ్మైనదెగ? ౬౯

తెలిసిన మనసుకు తెలవాఱుటన్న
పలపల వేగుటా? పనిగాని! యన్న! ౭౦

భారంబుమోయంగ దూరంబుపోవ
నీరసుండెన్నండు నేరడుజగతి. ౭౧

ధీరతగలవాని దిద్దంగవచ్చు,
ఛేరిని ద్రోగించి వెడనాపునట్లు. ౭౨

కాలగర్భములోతు కనువాడెవండు!
గాలంబులే దదే గాలంబు మనకు. ౭౩

వీలులే దిప్పుడు వెళ్లిపొమ్మనుట
జోలిగలట్టిణ్ణి శూరుణ్ణిగాదు. ౭౪

లేదురా గణ్యత, లేదురా గొప్ప
మేదినికగు చేత మించకయున్న. ౭౫

భాగ్య,మారోగ్యంబు, పరికింప మంచి
యోగ్యత, ఋషుమ్మాటనొదవును బదవి. ౭౬

పద్యంబు గద్యంబు పాటయో గదర
విద్యయంటే మఱివేమకంటేను. ౭౭

మహిమానికము విల్వ, మఱిమొల్వకమరు
వహియించు సత్కాంతి పల్లటిల్లకయె. ౭౮

సాలుపూలము లేని సంగతులన్ని
కాలానవిడిపడు; కడకెల్ల తెలియు. ౭౯

ప్రేమాని కేమిటి? వేమాఱు చూపు!
నీమాని కేమిటి? నిత్తెంబుదాపు. ౮౦

గాలివానైనాను కదలేది మబ్బె;
నీలనీలనభము నిశ్చలమెపుడు. ౮౧

చిటిపొటికలతలఁజెడనీకు మనసు,
కుటిలాలక చెదరు గోమది వేఱు. ౮౨

పాముపైఁ బవళించు పద్మనాభునకు
పాముపడగె గొడ్గుపట్టెనట్టుండు. ౮౩

వినువీధిఁజుక్కలు వినుచు సద్గోష్ఠి
వినుమంచు రాత్రి తావేగ శబ్దమఱు. ౮౪

ఏనునీవనుకొంటె ఏర్పాటుజగతి,
ఏనొక్కరుడనంటె యేకంబుజగతి. ౮౫

సంసారయాత్ర నిస్సారపుయాత్ర,
కంసారి కంటికిఁ గనబడదందు. ౮౬

గరగకు కరుకు గావింత్రుపూజ;
అరిగిపోకయ్యవి యట్లెయుంటాయ? ౮౭

చల్లనిగాలైతే జడశరీరముకే;
చల్లని చేయైతే శాంతించు నెడద. ౨౮

మనసులో పుట్టాక మఱిపోదు శంక,
పనసబంకట్టుల పట్టుకసాగు. ౨౯

నందిరాజైతేను నరులు మ్రొక్కెరు!
పందిరాయగునేని పరికింపబోరు. ౩౦

కొబ్బరికాయకై కూల్తురా చెట్టు?
నిబ్బరంబుగ నెక్కి నేర్పున తీయు. ౩౧

ఇంట్లతో మేదానికైనాను వలయు
తుంట్లకిందను నెత్తు; దొరకుంటవలద? ౩౨


తనువిచ్చి మనువిచ్చి తగు ధనమిచ్చి
'మనుసుఖంగా' అన్న మన లేఖాకంబు. ౩౩

కార్యాలయందు నక్కఱను వచ్చేది
మర్యాద యొక్కటే! మనిషి కార్యాలు. ౩౪

'పోలిటిక్సు'లలోని పురుషార్థమేమి?
ఏలాగో ఉద్యోగమేదో కొట్టాలి. ౩౫


సంగీతమేమిరా? సాహిత్యమేమి?
వంగతోటను నీటివం గనుకోర. ౩౬

ఏదుపంది ముంతు తెనదని గుచ్చు?
ఏదుపందివి గాక యితరులం గుచ్చు. ౩౭



" శరదంభోధరమాలికా నికర సంసర్గంబునన్ "

"హరివినోదము" పుట 10



"నీరవసుఖమెచ్చోటను ?"

"కందకుక్షి" పుట 89

ఆవలి లంకనే యందంబుచూస్తూ
కావలివలి యొద్దు కాచుట యెట్లు? ౯౮

వీధికి గుమ్మాలు వేయుపెట్టుకుని
వీధితల్పులు మూయ విశదమెవ్వారు? ౯౯

మదిరాక్షి కోపాన మన్నొంక చూడ
అదియె లత్తుకయయి యమరింది ద్విపద. ౧౦౦

కళ్ళంలో గింజలు గాదికిరాగ
ఇల్లాలి పెత్తన మెలుక పెత్తనము ౧౦౧

పళ్ళుగానిచెట్టు పల్లంబునుంట
అల్లటిచిల్లటి నతివ తిర్గుటలు. ౧౦౨

సూరమ్మ పేరమ్మ సుబ్బమ్మ ముగురు
కారాలమిర్యాల గల్లంతువడిరి. ౧౦౩

సభలోనివారంత సన్యాసులైన
ఇభరాజు గమనను ఎంతులిలాకొకశె ౧౧౪

పేలాలు ప్రేలుటే వేళకేనాగు;
మూళకు బేరిలుడు కొసకంట సాగు. ౧౦౫

రాగంబు దీస్తేను రంజనం వలయు
నగాడిదట్టులో ఎలుగెత్త కపుడు. ౧౦౬

పోగొట్టు కొనకురా పొద్దూరగ కేపు
ఆగదురా యది ఆగునన్నాను. ౧౦౬

పోల్చిన వానికి పోలికొంపించు:
మెచ్చిన వానికి మెఱచె ప్రతిమెప్పు. ౧౦౭

చాలన్న వద్దన్న సంసారబాధ
తూలంకషంబుగ గుడిపించిపోవు. ౧౦౮

కనకున్న వినకున్న గాలిముక్కంట
చనకున్నె ప్రాణంబు జరిగింపకున్నె? ౧౧౦

సాధించువానికి సాగేదిమాటె
బోధించువానికి బోదవేటి మాటె. ౧౧౧

చెఱుకున దీయంబు చేదువేమునకు
విఱిచిన, కఱచిన వెడలి పోవన్న. ౧౧౨

పాలను దొరకట్లు వడిఁ గాచనీళ్ళఁ
దేలునా? పాలలోఁ దిరుగువామీలు? ౧౧౩

వర్షపు జినుకులు వడిమిన్ను గురియ
హర్షంబు నొందురా యవనిపై మొక్క. ౧౧౪

ద్విపద సహస్రి పాత్రేజో విరాజి
నిపుణుండునడిపింప నృత్య మాడింప. ౧౧౫

ఇవియెల్ల లెస్స రచించె నెవ్వండు?
కవి; కవికొండ్ల వెంకటరావు సుండు! ౧౧౬

"జై హింద్"

రచన అప్పటప్పట
26–9–32
నుండి
9–11–32
వఱకు

★
సర్వంసంపూర్ణము
★

స్ఫురణ
బహుళాంధ్రోక్తి
115–116 రచన:
7–2–1946

శ్రీ

"కొండకొలంకు – వికసితోత్పల"

"కవి"

"కవికొండల వేంకటరావు"

నూతన ప్రణాళిక

1948_1950

ననుసరించి నూటపదహార్లకు తక్కువ కాకుండ

విరాళము లొసంగి గుర్తుకెక్కిన

—: పాతకోద్దీపకులు :—

రాజమహేంద్రవర కేంద్రప్రభ

*(7) శ్రీ రామచంద్ర శివనారాయణగారు

*(8) శ్రీ జిల్లా సుబ్బారావుగారు



క॥ వేం

30_11_1949

* 1 నుండి 6 వరకు పాతకోద్దీపకులు *

"పెనుమంచిలి జైన దేవుడు"

[మున్నగు పది కథలు]

అన్నపొత్తముతో చేర్కొనబడి యున్నారు.



“ కొండకొలంకు_విజ్ఞానపీఠము ”

1948_1950

ప్రణాళిక ననుసరించి

సామాన్యపాఠకావళి గుర్తింపు నియమములు

శ్రీ “ అభినవాంధ్ర సారస్వతమాల ” చే సుప్రకాశితము లగుచున్న గ్రంథముల నొక వరుసగా నెల నెలకు వేసిన అచ్చువను. ముందిచ్చికొనువారు ఈ క్రిందివిధముగ గుర్తింపబడుదురు.

పాఠక ... ...

మొట్టున కిట్టుంపు ... ...

... ... సామాన్య పుస్తకాలు – ముద్రాపణం

అవే యితరులకు – రూపాయి

గుర్తింపు	చెల్లించవలసిన మొత్తం
శాశ్వత పాఠకులు	రు 4
పాఠక ప్రసన్నులు	8
పాఠక ప్రపూర్ణులు	16

వివరములకు:

శ్రీ కవికొండల వేంకటరావు, బి.ఎ., బి.ఎల్.

రాజమండ్రి.

శ్రీ

"కొండకొలను – వికసితోత్పల"

"కవి"

"కవికొండల వేంకటరావు"

రచన ప్రచురణ ప్రణాళిక

1948 – 1950

ననుసరించి

వెలతోను అచ్చుతోను నిమిత్తము లేకుండ కేవలం కవియొక్క కృషిని నమ్మి విరాళములొసంగువారు. ఈ క్రింది విధముగ గుర్తు కెక్కగలరు.

పాఠకోత్సుకులు	రు	30
పాఠకసముత్కంఠులు		60
పాఠకోద్దీపకులు		120
పాఠకప్రతిష్ఠాపకులు		1116 పైని

పరా :– ఉత్తర ప్రత్యుత్తరములు, సొమ్ము బట్వాడాలు, చెక్కులు మున్నగునవి కవిపేరనే జరుపనగును.

ప్రకాశకసంస్థ
"అభినవాంధ్రకార్యస్థానము"
స్థాపితము 1924

1948 – 1950

వినూతన ప్రణాళిక ప్రకార ముద్రింపబడ్డ తొలిగ్రంథము.

"పెనుమంచిలి జైన దేవుడు"

[మున్నగు కథానికలు]

[వచనము]

వెల రు. 1-4-0

* రెండవ గ్రంథము

"హరి వినోదము"

[మున్నగు జైన స్తోత్రములు]

[ఛందోబద్ధములు]

వెల రు. 1-8-0

* మూడవ గ్రంథము

త్వరలో రానున్నది

"ఇనుపకోట"

[నవల]

సరా: సొమ్ము మూడవ గ్రంథము వెలువడకముందే చెల్లించునెడ మూడుగ్రంథముల మొత్తం వెల రు. 4/- నాలుగు రూపాయలు మాత్రమే.

[తపాలా ఖర్చు వేరు]

ఏతత్కవికృతములలోక కొన్ని ఇంకను నచ్చిన పుస్తక రూపము దాల్చవలసినవి :-

1. "విలాసినీ వైనతేయము"
మున్నగు మహాగీతికలు.

2 "నామంచిపాట"
మున్నగు గీతికలు.

3. "త్రేతాయుగాంతము"
మున్నగు నాటకములు.

4. "ప్రకృతి కుందనము"
మున్నగు ఖండకావ్యములు.

5. "గ్యాంగ్‌మాన్ సూరయ్య"
మున్నగు కథలు.

6. "పయోష్ణి సరోవరము"
పరిబంధము.

7. "రాధిక – రాజిగాడు"
మున్నగు పద్యకావ్యములు.

8. "తెరవెనుకబొమ్మ"
మున్నగు ఏకాంకికలు.

9. "అనిమేషాదులు"

10. "ఖుషీవంద" మున్నగునవి.

ఏతత్కవి కృతములు

1948 కి పూర్వమచ్చుపడినవి.

1915 "వివిధకుసుమహారావళి" చిన్నపొత్తము.

1916 డిటో ప్రథమగుచ్ఛము - మొదటికూర్పు.

1924 "భావమురళి" "జనపదములు" "[illegible]"

"మాతృదేశ సంకీర్తనము" "కలరుతము"

1925 "ప్రకృతిచందనము" "ఆత్మవ్యక్తి"

1926 "నెలబాలుడు : వేణువు : శేషస్మృతి"

1928 వివిధకుసుమావళి - ప్రథమగుచ్ఛము, రెండవకూర్పు.

1929 "ఆగడపలు" "చదువులదుత్త" "చిట్టికత" "పొట్టికత"

1930 వివిధకుసుమావళి - ప్రథమగుచ్ఛము, 3 వ కూర్పు.

1930 త్రయి [సృష్టిశాకుంతలము; పునరాగమనము; కవితాన్వేషణము]

1930 కోనేరు.

1930 "జంటలు" (i, ii, iii, iv, v.)

1941 "సుమనోహ్లాదిని" మొదటి భాగము [కలిపురుషుడు మున్నగు పది కథలు గలది.]

సరా :- పై వాని ప్రతులేమియు నిప్పుడమ్మకమునకు లేవు.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
18	23	శ్రీహరి	శ్రీహరీ!
22	7	లలునా ॰	లలనా
29	10	గగురం	గగురుం
30	13	కోటాను	కోటాన
34	8	బుధముక్	బుధమున్
41	4	నాక్కొక్కటి	నాక్కొకటి
62	5	భంవం	డంభం
63	8	ప్రశ స్త	ప్రశస్తు
63	13	పోముడు	సోముడు
63	19	నాదు	నిదు
64	15	కాని	కాది
69	13	క్లిడను	క్రీడను
83	2	నెవ్వారిక్	యెవ్వారిన్
88	4	కను	కను
94	6	పాలా	పాల
94	18	మొకమే	మొకటే
95	16	కూయుంచత	కూయుంచిన
111	1	డెవ్వం	డెవ్వ
116	11	జూడ	జూడ
118	7	పోప	పోవ
123	1	చూాస్తూ	చూస్తు
123	14	ఇభ గాజు	ఇభ రాజ
124	10	బోద వేది	బోధ లేది



హిగిన్ బొథామ్సు వారి రైల్వే బుక్కు స్టాల్సు
అన్నింటిల్లోను దొరకును

"పెనుమంచిలి జైనదేవుడు ముచ్చటగు పది కథలు"

అన్న పుస్తకము వెల ప్రతి 1కి 1—4—0

భారీగా ప్రతులు తీసికొను వర్తకులకు తగు
కమీషను ఈయబడును

వలసినచో:—

శ్రీ కవికొండల వేంకటరావు బి.ఏ., బి.ఎల్.,
రాజమండ్రి వారికి వ్రాసి తెలిసికొనవచ్చును



సుజనరంజనీ ముద్రాక్షరశాల, రాజమండ్రి.